01ATP16_01ATP16.qxd 16-11-2025 PM 10:39 Page 1




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 17 నవంబర్ 2025 | పేజీలు : 04


## సమన్వయంతో శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దాం...

- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్..
- సాయి యాప్ యాప్ సద్వినియోగం చేసుకోండి
- ప్రముఖుల కోసం నాలుగు హెలిపాడ్లు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి**

భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను ఆ ట్రస్ట్ వర్గాలు మరియు అధికార యంత్రాంగం సమన్వయంతో ప్రణాళికబద్ధంగా విజయవంతం చేద్దామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ నెల 18 నుండి 23 వరకు పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా జరిగే కార్యక్రమాలను ప్రజలు భక్తాదులు మరియు పాత్రికేయ సోదరులు తమ వంతు సహకారాలు అందించి వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ కోరారు. ఆదివారం ఉదయం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో మీడియా ప్రతినిధులతో పాత్రికేయ సమావేశం నిర్వహించి పలు విషయాలను జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పుట్టపర్తిలో శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో భక్తజనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో పాటు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మరియు పోలీసు యంత్రాంగం ద్వారా సమన్వయ సహకారాలతో ప్రభుత్వపరమైన పనులను పూర్తి చేయడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈనెల 19న దేశ ప్రధాని నరేంద్ర మోది రానున్నారని, అలాగే భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితర ప్రముఖులు కూడా వచ్చే అవకాశాలు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ సూత్రప్రాయంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాబా జన్మదిన వేడుకల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన మంత్రుల బృందం మరియు జిల్లా మంత్రులు ఎమ్మెల్సీ ఎంపీ ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాలను పాటిస్తూ పనులను వేగవంతం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తాను కూడా క్షేత్రస్థాయిలో లోటుపాట్లను గుర్తించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా ఆ రోజున సుమారు లక్ష మంది ప్రజలు భక్తాదులు హాజరు అవుతున్నట్లు అంచనా ఉందని, దీనికై ప్రయాణికుల సౌకర్యం కోసం 200 పైగా బస్సులు ఏర్పాటు చేశామని, అలాగే రైల్వే స్టేషన్ నుంచి బాబా మందిరం వరకు వచ్చే భక్తాదులకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.




సాయి యాప్ క్యూఆర్ కోడ్

ఇందుకు నలుదిక్కులా 10 ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతంలో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తాత్కాలికంగా మరుగుదొడ్ల నిర్మాణం, బస్సు స్టాండ్ ల ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఒక ఆధ్యాత్మిక వాతావరణం లో నిత్యం సాయి నామం స్మరణం మైకు సౌండ్ సిస్టం ఏర్పాటు, వివిఐపీలకు ప్రత్యేక పార్కింగ్ స్థలంతో పాటు రూట్ మ్యాప్ ద్వారా ట్రాఫిక్ మళ్లింపులు, ప్రజలకు భక్తులకు కూడా రూట్ మ్యాప్ ద్వారా పార్కింగ్ ట్రాఫిక్ మార్గాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్ల నేతృత్వంలో 300 దాకా పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసి సకాలంలో పారిశుధ్య పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. సాయి ఆరామంలో వేడుకల సందర్భంగా ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే టోల్ ఫ్రీ నంబర్ 18002335598 ద్వారా ఏవైనా ఇబ్బందులు తగిన సమాచారం తెలుసుకొనే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో ప్రస్తుతం 2 హెలిప్యాడ్లను ఏర్పాటు చేశామని మరో రెండు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని బాబా శత జయంతోత్సవాల సందర్భంగా సమాచారం అందించేందు కోసం క్యూ ఆర్ కోడ్ తో కూడిన "శీతి 100 యాప్" ఏర్పాటు చేశామని ప్రజలు, భక్తులు ఈ "యాప్"ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ యాప్ ద్వారా రోజు వారీగా ప్రశాంతి నిలయం లో జరిగే కార్యక్రమాలు, ఇతర ఈవెంట్లు, పుట్టపర్తి ఆకర్షణలు, భక్తులకు భోజన కౌంటర్ల ఏర్పాటు మరియు వసతి వివరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అత్యవసర సేవల సమాచార కేంద్రాలు, ఫిర్యాదులు, కమాండ్ కంట్రోల్ సెంటర్, తాగునీటి పాయింట్లు, పుట్టపర్తి చుట్టూ ఉన్న ప్రదేశాలు, తదితర అంశాల గురించి పూర్తి స్థాయి సమాచారాన్ని తెలుసుకునేందుకోసం ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందనీ , ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. సోమవారం నుండి నవంబర్23 వరకు స్థానిక శిల్పకళారామం లో ఐదు రోజులపాటు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వివిధ కళా సంస్థల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రస్తుతం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత సరస్ బజార్ను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామీణ కళాకారుల ద్వారా తయారుచేసిన హస్తకళలు మరియు ఆహార ఉత్పత్తుల ప్రదర్శనలు, హస్తకళలు, గృహ అలంకరణలో చేనేత ఉత్పత్తులు అమ్మకాల నిమిత్తం స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

- ప్రజలకు సుపరిపాలన ఎన్టీఆర్ తోనే- మంత్రి సవితమ్మ
- సంక్షేమ పథకాల ప్రదాత ఎన్టీఆర్- ఎంపీ బికె
- పసుపు మయమైన సోమందేపల్లి



దివంగత ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో మాట్లాడుతున్న బాలయ్య. పాల్గొన్న మంత్రి, ఎంపీ,ఎమ్మెల్యేలు



సభకు హాజరైన జనం

**సోమందేపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త**

రాష్ట్రంలో సుపరిపాలన బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాల ప్రదాత అందరికీ న్యాయం కుడుగూడు గుడ్డ అనే నినాదంతో 1983లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీ రామారావు అని విగ్రహావిష్కరణలో తనయుడు బాలయ్య బాబు పేర్కొన్నారు ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక సర్కిల్లో 13 అడుగుల హాస్య విగ్రహ ఎన్టీఆర్ నిలవెత్తు నిరూపమైన విగ్రహ ఆవిష్కరణ మంత్రి కవితమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా హిందూపూర్ ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హాజరయ్యారు ముందుగా కొత్తపల్లి క్రాస్ లో బాలయ్య బాబు మండల అధ్యక్షులు గోపాల్ యాదవ్ క్రేన్ ద్వారా గజమాల వేసి తమ అభిమానాన్ని ప్రత్యేకతగా చాటుకున్నారు ఈ సందర్భంగా సోమందేపల్లి ప్రధాన రహదారులు పసుపు మయంగా మారిపోయింది ఎక్కడ చూసినా ప్రజా సందోహం జన వాహిని నడుమ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేయడం అందులో భాగంగా మాట్లాడుతూ ఎన్టీ రామారావు ఒక్క సినీ రంగంలోనే కాకుండా ప్రజా పాలనలో కూడా రాజకీయ హీరో అని కొనియాడారు ఆయన రాష్ట్ర ప్రజలు సుభిక్షం సుఖశాంతులు ప్రతి ఒక్కరికి సమన్యాయం రాజ్యాంగ అమలు పేదవారు లేని సమాజ నిర్మూలన కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలను కలగజేయడం ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ అనే నినాదంతో ప్రజలందరికీ సమకూర్చిన చిరస్మరణీయుడు ఎన్టీ రామారావు అని ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు అలాంటి మహోన్నతమైన వ్యక్తి కడుపున పుట్టడం తమ పూర్వజన్మ సుకృతం అని ప్రజలకు ఏదో చేయాలి తాను కూడా ప్రజలలో స్థానం నిలుపుకోవాలని తమ ఆలోచనలు సాగుతున్నాయని అన్నారు ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆవిష్కరణకు తమను ఆహ్వానించడం ఎంతగానో సంతోషంగా ఉందని వేలాదిమంది ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసిన బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యులందరికీ శాలువా పూలమాలలు జ్ఞాపికలతో సత్కరించారు 20 సంవత్సరాలు తెలుగుదేశ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ఎన్డీఏ కూటమి భాగస్వామిగా చిరకాలం ప్రజలకు సుపరిపాలన అందించడం సాధ్యమవుతుందని త్వరలో వచ్చే స్థానిక ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు అన్ని రకాలుగా అభివృద్ధి పరచడానికి నిరంతరం కృషి చేస్తున్నారని అలాంటి వారిని ప్రజలు ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాలయ్యతో పాటు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాప్తాడు పరిటాల శ్రీరామ్ నియోజకవర్గ ఓటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు వేలాదిమంది పాల్గొన్నారు.

## హిందూపురం ప్రజల రుణం తీర్చుకోలేనిది

- రూ. 92.50 కోట్ల పనులకు బాలయ్య శంకుస్థాపన



బాలయ్యకు స్వాగతం కమిషనర్ మల్లికార్జున

**హిందూపురం నవంబర్ 16 ప్రభాతవార్త**

40 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీని ఆదరిస్తూ తండ్రి ఎన్టీఆర్ ను ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా, అన్న హరికృష్ణతోపాటు నన్ను మూడుసార్లు ఎమ్మెల్యేగా యాడ్రిక్ విజయాలు అందించిన హిందూపురం ప్రజల రుణం తీర్చుకోలేనిదని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. తన రెండవ రోజు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన బిజీబిజీగా పాల్గొన్నారు. రైల్వేరోడ్డులోని బాలాజీసర్కిల్వద్ద రూ 92.5కోట్లతో మున్సిపాలిటీలో చేపట్టనున్న అభివృద్ధి పనుల పైలాన్ ను ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున బాలయ్యకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పెండింగ్లో ఉన్న రైల్వే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో పట్టణంలో రోడ్లు డ్రైనేజీలను నిర్మిస్తామని అన్నారు. అంతేకాకుండా అహుడా నుంచి కూడా 15 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. సూరప్పకుంటను ఎకో పార్కుగా అందంగా తీర్చిదిద్దుతామని మరోసారి ప్రకటించారు. కొట్నూరు చెరువులో మురుగు నీటిని శుద్ధిపరిచే ఎస్టిపి ప్లాంట్లు నిర్మాణం భారీ వ్యయంతో చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అంతకుముందు మలుగురులో పశువుల ఆసుపత్రి, ఏపీఎస్ఆర్టీసీ ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్యశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముదిరెడ్డిపల్లిలో చౌడేశ్వరి కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ విభాగం ఆధ్వర్యంలో మంజూరైన చేనేత పరికరాలను ఎమ్మెల్యే లాంచనంగా పంపిణీ చేశారు. హ్యాండ్లూమ్, పవర్ లూమ్స్ మగ్గాలకు 200, 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించే అంశం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా పట్టణంలో జరిగిన తెలుగుదేశం పార్టీ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, బాలాజీ, మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, ఎస్. మంగేష్, కార్పొరేషన్ డైరెక్టర్లు ఆనంద్ చంద్రమోహన్ యాదవ్ తదితరులు, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, నంబూరి సతీష్, ఎర్రగడ్డ పవన్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన దృశ్యం

## హిందూపురం అభివృద్ధికి బాలకృష్ణ ఏంచేశారు

- కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో రావణకాష్టం
- పోలీసులు మీ ప్రతిష్టను దిగజార్చుకోవద్దు
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి విమర్శ



హిందూపురం వద్ద వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంతను అడ్డుకుంటున్న పోలీసులు

**అనంతపురం సిటీ నవంబర్ 16.ప్రభాత వార్త**

హిందూపురం నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ నియోజకవర్గానికి ఏం చేశారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. హిందూపురం పట్టణానికి తాగునీటి సమస్య తీర్చిన ఘనత కూడా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి దక్కుతుందన్నారు. హిందూపురంలో వైసీపీ కార్యాలయంపై టీడీపీ గూండాలు దాడి చేసిన నేపద్యంలో ఆదివారం పార్టీ నాయకులతో కలిసి అనంతపురం నుంచి హిందూపురానికి బయలుదేరిన అనంత వెంకట రామిరెడ్డిని ఆయన స్వగృహం వద్దే టూటౌన్ సీఐ శ్రీకాంత్, పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై మండిపడ్డ అనంత.. చివరకు హిందూపురం వెళ్లారు.అయితే హిందూపురం పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీ వద్దకు చేరుకోగానే అనంతతో పాటు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తోపాటు వైసీపీ నేతలను పోలీసులు మరోమారు అడ్డుకోవడంతో పోలీసులకు, అనంతకు మధ్య వాగ్వాదం జరిగింది. పార్టీ కార్యాలయంపై టీడీపీ మూకలు దాడి చేస్తే పరిశీలించేందుకు రాకూడదంటే ఎలా? అని ఆయన ప్రశ్నించారు. తాము అల్లర్లు చేయడానికి వెళ్లడం లేదని, పార్టీ శ్రేణులకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. పోలీసుల తీరుపై వైసీపీ నాయకులు రోడ్ పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పోలీసులు వాహనంలో అనంత వెంకటరామిరెడ్డిని అనంతపురం లోని వారి నివాసానికి తీసుకురాగా వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున అనంత నివాసం వద్దకు చేరు కుని పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని విమర్శించారు.హిందూపురంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాలు, అల్లరి మూకలు దాడి చేసి సిబ్బంది, కార్యకర్తలను గాయపర్చారన్నారు. దాడిలో గాయపడ్డ వారితో పాటు పార్టీ శ్రేణులతో మాట్లాడేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఎక్కడికక్కడ కీలక నాయకులను గృహ నిర్బంధం చేయడం ఏంటని ప్రశ్నించారు. తాము అల్లర్లు చేయడానికో, రెచ్చగొట్టడానికో వెళ్లలేదని స్పష్టం చేశారు. తమపై పోలీసులు జులుం ప్రదర్శించి అరెస్ట్ చేశారన్నారు. పోలీసు లున్నది టీడీపీ నాయకులకు తొత్తుగా ఉండటానికి కాదని గుర్తించాలన్నారు. పోలీసులు తమ ప్రతిష్టను వాళ్లే దిగజార్చుకుంటున్నారని మండిపడ్డారు. అధికారం ఉందనో.పశుబలం ఉందనో తమ గొంతు నొక్కాలంటే అది ఎవరి తరం కాదని టీడీపీ నాయకులను హెచ్చరించారు. ఈ రోజు వాళ్ల నాటుతున్న విత్తనమే మహావృక్షమవుతుందన్నారు. మీ వికృత చేష్టలు, అధికార దురహంకారానికి ఎవరూ తలొగ్గమని స్పష్టం చేశారు. హిందూ పురంలో పోలీస్, రెవెన్యూ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏలు అరాచకం చేస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. గతంలో బాలకృష్ణ పీఏలుగా ఉన్న శేఖర్, బాలాజీలు హిందూపురంలో ఏం చేశారో అక్కడి ప్రజలకు తెలుసన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని, ఎవరికీ భయపడేది లేదని స్పష్టం చేశారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత



వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత నివాసం వద్దకు పెద్ద ఎత్తున వచ్చిన పార్టీ శ్రేణులు

## బొమ్మతో బండారం బయటపడేనా..?

- మొన్న రెండు..నిన్న మూడు బొమ్మలతో పరిశీలన
- సీన్ రీ కన్స్ట్రక్షన్పైనే ఎక్కువగా పోలీసుల దృష్టి
- దయచేసి వినండి..సతీష్ మృతిపై మిస్టరీ వీడేనా..!



రైలులో బొమ్మను తోయడానికి సిద్ధంగా ఉన్న పోలీసులు



రైలు నుంచి కిందపడుతున్న బొమ్మ



రైలు నుంచి కిందపడిన బొమ్మను పరిశీలిస్తున్న ఏఎస్పీ, సిబ్బంది

**తాడిపత్రి, నవంబరు16, ప్రభాతవార్త**

టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీష్కుమార్ హత్యకేసు బండారాన్ని బొమ్మతో బయటపెట్టాలనే పోలీసుల ప్రయత్నం ఏ మేరకు ఫలించనుందోననే విషయం ఆసక్తికరంగా మారింది. శుక్రవారం సతీష్ మృతి సంఘటన చోటు చేసుకున్నప్పటి నుంచి రాష్ట్రంలో ఈ కేసు దర్యాప్తుపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. శనివారం రెండు బొమ్మలు ఒక రైలు..ఆదివారం మూడు బొమ్మలు..ఒక రైలును వినియోగించిన పోలీసులు సీన్ రీకన్స్ట్రక్షన్ ద్వారా సతీష్ మృతిపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించాలని ప్రయత్నిస్తున్నారు. జీఆర్పీ నుంచి కేసును బదిలీ చేసుకున్న తాడిపత్రి పోలీసులు ఆదివారం సంఘటనా స్థలంలో మరోసారి సీన్ రీకన్స్ట్రక్షన్ను ప్రయోగించి ఘటన జరిగిన తీరును అంచనా వేసే ప్రయత్నం చేశారు. ఏఎస్పీ రోహిత్కుమార్ చౌదరి నేతృత్వంలోని పోలీసు బృందం చెన్నై ఎగ్మోర్ ఎక్స్ప్రెస్లో మూడు బొమ్మలను ఉంచి వివిధ రకాలుగా ప్రయోగ పూర్వక చర్యలు చేపట్టారు. సతీష్కుమార్ ఎత్తుకు, బరువుకు సమానంగా ఉండేలా మూడు బొమ్మలను తయారు చేసి నిలబడిన స్థితిలో తోస్తే ఎలా..కూర్చున్న స్థితిలో ప్రమాదవశాత్తు పడితే ఎలా..ఆత్మహత్యకు పాల్పడితే ఎలా అనే విషయాలను బొమ్మల ద్వారా పరిశీలనాత్మకంగా ప్రయోగించి చూశారు. మొదటి బొమ్మను నిల్చోబెట్టి కిందకు పడవేయగా అది 61 అడుగుల దూరంలోనూ, రెండవ బొమ్మ నిలబడి ప్రమాదవశాత్తు కాలు జారేలా చేయగా అది 88 అడుగుల దూరంలోనూ, మూడవ బొమ్మ కూర్చొని జారి పడగా 46 అడుగుల దూరంలో పడిపోవడాన్ని పోలీసులు డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు. ఈ కేసు విచారణలో కొన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. రైల్వే టీసీ, ఇతర సిబ్బందిని విచారించిన పోలీసులు డ్రోన్ కెమెరాల సాయంతో సీన్ రీకన్స్ట్రక్షన్ దృశ్యాలను చిత్రీకరించారు. సతీష్కుమార్ అనుమానాస్పద మృతి కేసులో ఆదివారం మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన ప్రయాణించిన రైలులో లభించిన లగేజి సంచిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన 29వ సీటు రిజర్వు చేసుకుంటే 11వ సీటులోకి సదరు లగేజి ఎలా వచ్చిందనే అంశం అనుమానాస్పదంగా మారింది. తిరుపతి ఆర్పీఎఫ్ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు అప్పగించారని చెబుతున్న ఈ లగేజి బ్యాగును ఎవరు అప్పగించారనే అంశం కూడా సందిగ్ధంగా మారింది. ఆదివారం సుమారు 5 గంటల పాటు కొనసాగిన సీన్ రీకన్స్ట్రక్షన్ ద్వారా కేసు దర్యాప్తు వేగవంతం కానుందని పోలీసు వర్గాలు తెలిపాయి. టీటీడీ పరకామణి కేసులో కీలక అధికారిగా ఉన్న పూర్వ ఏవీఎస్వో సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి కేసును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు, సాధ్యమైనంత త్వరగా కేసు దర్యాప్తును పూర్తి చేసి దోషులను కోర్టు ముందర పెట్టాలనే పట్టుదలతో ఉన్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు. శవపరీక్ష నివేదిక రావాల్సి ఉండటం, సతీష్ చరవాణితో పాటు ఆయన భార్య చరవాణిని కూడా సాంకేతిక సాయంతో పరిశీలించిన వివరాలు బహిర్గతం కావాల్సి ఉండటంతో ఇప్పుడే పూర్తి వివరాలు వెల్లడించలేమని పోలీసులు చెబుతున్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి



జిల్లా కలెక్టర్ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 16 ప్రభాతవార్త**

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**నేడు అనగా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..**

నేడు అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్ అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కన్నుల విందుగా చిత్రావతి నది తీరాన లేజర్ షో 4 >>

# ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఊపిరి లాంటివి

## మాజీ ఎంపీ తలారి రంగయ్య



వైసీపీ కార్యాలయం పై దాడిని ఖండిస్తున్న తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త**

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఊపిరి లాంటివని ప్రతిపక్షమే లేకపోతే ప్రశ్నించేవారు ఎవరు ఉంటారని ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రభుత్వ అధినేతలు చిత్తశుద్ధి ఉంచాలన్నారు.హిందూపురంలో వైసీపీ కార్యాలయం పై టీడీపీ వారు చేసిన దాడి అత్యంత హేయమైన చర్య అని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు ఆదివారం టీడీపీ వారు దాడి చేసిన హిందూపురం వైసీపీ కార్యాలయాన్ని పార్టీ నాయకులతో తలారి రంగయ్య పరిశీలించారు ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ వైసీపీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తలు దారుణంగా దాడి చేశారని దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు పోలీసులు తమ విధులను సరిగా నిర్వర్తించడం లేదని వేణు రెడ్డి ఏం తప్పు మాట్లాడారో చెప్పండి? అని ప్రశ్నించారు.హిందూపురం సమన్వయకర్త దీపిక, వేణురెడ్డి, నాయకులకు కార్యకర్తలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, కళ్యాణదుర్గం రూరల్, బ్రహ్మసముద్రం మండలాల కన్వీనర్లు గోళ్ళ సూరి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షులు బొమ్మయ్య, యువజన విభాగమ అధ్యక్షులు తలారి చరణ్, మునిసిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్టు మురళి, వికలాంగుల విభాగం అధ్యక్షులు పాతలింగ, బీసీ సెల్ మండల అధ్యక్షులు మంజు, మోహన్, బ్రహ్మసముద్రం మండల ఉపాధ్యక్షులు కొండాపురం రాము తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు

**బ్రహ్మ సముద్రం నవంబర్ 16 ప్రభాతవార్త**



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని సంతే కొండాపురం గ్రామం మాజీ స్కూల్ చైర్మన్ వెంకటేష్ ఎర్రమ్మ దంపతుల ఆహ్వానం మేరకు టిడిపి మండల అధ్యక్షులు పాల బండ్ల శ్రీరాములు పాల్గొని నూతన వధూవరులను దివ్య వెడ్స్ వన్నూరు స్వామి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేష్ ,డీలర్ చన్నమల్ల, వార్డ్ నెంబర్ లక్ష్మన్న నాగరాజు కిష్టప్ప వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు

# ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా బస్సులు నడపలేక పోతున్న ఆర్టీసీ అధికార యంత్రాంగం



ప్రయాణికులతో కిటకిటలాడుతున్న కళ్యాణదుర్గం బస్టాండ్

**కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి మహిళల ఉచిత బస్సు ప్రయాణం నేపథ్యంలో కళ్యాణదుర్గం డిపో నుంచి ప్రయాణికుల రద్దీ సెలవు దినాల్లో విపరీతంగా ఉండటంతో అందుకు తగినట్టుగా ఆర్టీసీ అధికార యంత్రాంగం సర్వీసులు నడపక లేకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతంగా మారాయి వివరాల్లోకెళితే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి ప్రాచుర్యం పొందింది ఆదివారం సెలవు దినం కావడంతో పుణ్యక్షేత్రమైన పంపనూరుకు మరియు అనంతపురం కు తమ పిల్లలను పలకరించి రావడానికి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు చాలా పెద్ద సంఖ్యలో కళ్యాణదుర్గం బస్టాండులో ఎదురుచూస్తున్న సంఘటన ఆదివారం వెలుగు చూసింది వారు పడుతున్న అవస్థలు ఏ సమయానికి ఏ బస్సు వస్తుందోనన్న ఆశతో ఎదురుచూస్తున్న బస్సు వచ్చిన వెంటనే వారు పరుగులు పెడుతున్న దృశ్యాలు పరువురిని విస్మయానికి గురి చేస్తున్నాయి బస్సులు తక్కువగా నడుపుతుండటంతో ఒక్కో బస్సులో 50 సీట్లకు బదులుగా 100 మంది ప్రయాణించే దుర్భర పరిస్థితులు నెలకొంటున్నాయి ప్రయాణం తప్పనిసరి కావడంతో ఇబ్బందులు ఎన్ని ఎదురైనప్పటికీ అవస్థలు పడుతూ లేస్తూ ప్రజలు పడుతున్న బాధలు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.ఏది ఏమ ఏమైనప్పటికీ రద్దీకి తగ్గట్టుగా బస్సులు నడిపే విధంగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు ప్రజలు విన్నవిస్తున్నారు ఈ విషయమై స్థానిక డిపో మేనేజర్ ను నోటీసు బోర్డు నందు ఉన్న సెల్ నంబర్ 9959225862 సంప్రదించగా ఆయన ఫోన్ స్వీకరించలేదు ప్రజల నుంచి ఫిర్యాదులు సమస్యలను తెలుపడానికి ఎవరైనా ఫోన్ చేసినప్పుడు కూడా ఇదే పరిస్థితి ఎదురవుతుందన్న ఫోన్ రిసీవ్ చేయడం లేదన్న వాదన గట్టిగా వినిపిస్తోంది బాధ్యతారాహిత్యంగా ఉన్న ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వ పథకాలు అమలు చేసే విధంగా పనిచేయాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది.

# గృహప్రవేశానికి హాజరైనమెట్టు విశ్వనాథ రెడ్డి

**బొమ్మన హాల్ నవంబర్ 16 (ప్రభాతవార్త)**

మండలంలోని దర్గా హోన్నూరు గ్రామంలో మండల మహిళా విభాగం అధ్యక్షురాలు ,వై అంబమ్మ నూతన గృహప్రవేశ, సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్ర ప్రసాదాలు స్వీకరించిన రాష్ట్ర జాయింట్ సంయుక్త కార్యదర్శి యువ నాయకుడు, మెట్టు విశ్వనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, వెంటాక్షిపతి రెడ్డి ,ఎల్. లోకేష్ నుంకేష్. ఆర్కె,రామకృష్ణ ఆనంద్ రెడ్డి, అనిల్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, నటరాజ్, సింగేపల్లి కృష్ణ, ఫోటో బసవరాజు, దేవన్న, తిప్పేస్వామి ,జలంధర ,ఎర్ర స్వామి, బడిగే శాంతి, చెన్నప్ప బడిగే. వన్నూరు స్వామి. పి టి, రామకృష్ణ. కల్వకుర్తి రామంజి. మొండి వన్నూరు స్వామి. బూత్ కన్వీనర్. . నాగేంద్ర. మొండి రామంజి. . బాబా ఫక్రుద్దీన్. మాబు కోఆప్షన్ నెంబర్. బందూరి వనూరు స్వామి. ఎక్స్ స్కూల్ చైర్మన్. బడిగే. చెన్నకేశవులు. మోక నాగరాజ్. కల్వకుర్తి. వన్నూరు స్వామి. తదితరులు పాల్గొన్నారు.



గృహప్రవేశానికి హాజరైన మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

# దాడులు హిందూపురం సంస్కృతి కాదు

**హిందూపురం టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ కార్యాలయంపై తెలుగుదేశం పార్టీకి చెందిన దాడులు చేయడంపై నియోజకవర్గ సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన సెల్ఫీ వీడియో ద్వారా ఈ ప్రకటన విడుదల చేశారు. దాడులు అనే విష సంస్కృతిని హిందూపురం ప్రజలు హర్షించరని గుర్తు చేశారు. రాజకీయాల్లో ఆరోపణలు ప్రత్యారోపణలు సాధారణమైనవని అంతమాత్రం చేత ఇంత నీచంగా వైసిపి ఆఫీస్ పై దాడి చేస్తారా అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీలో బాలకృష్ణ ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశించి చేసిన తీవ్ర వ్యాఖ్యలు ప్రజలందరికీ తెలిసిందే నని స్పష్టం చేశారు. నందమూరి కుటుంబాన్ని ఇతర టిడిపి వారిని 40 ఏళ్లుగా ఎమ్మెల్యేలుగా గెలిపిస్తున్న హిందూపురం ప్రజలకు ఇలా దాడులు చేసి ఏమి సందేశం ఇస్తారని అన్నారు. అధికారం శాశ్వతం కాదని, తదుపరి వైసిపి అధికారంలోకి వస్తే ఇలాంటి టిడిపి నాయకుల పరిస్థితి ఏమవుతుందో ఊహించుకోవాలని హితవు చెప్పారు.

# విద్యుత్ స్తంభం ధ్వంసం

**కుందుర్పి, నవంబర్ 16, ప్రభాతవార్త**



విద్యుత్ స్తంభాన్ని ధ్వంసం చేసిన దృశ్యం

కుందుర్పి మండలం ఎన్ వెంకటంపల్లి సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. కొన్ని రోజుల క్రితం విద్యుత్ శాఖ అధికారులు నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయడానికి అక్కడ ఉంచారు. ప్రజలకు విద్యుత్ సౌకర్యాన్ని అందించేందుకు ఆ గ్రామంలో ఉంచగా విద్యుత్ స్తంభాన్ని ధ్వంసం చేయడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు దృష్టి సారించింది ఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా కనక దాస జయంతి

**కనేకల్లు నవంబర్ 16 ప్రభాతవార్త**



కనకదాసు చిత్రపటాన్ని ఊరేగిస్తున్న కురువ సభ్యులు

కురుబల ఆరాధ్యదైవం కనకదాస్ 538 జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.. స్థానిక వీరనగమ్మ కట్టవద్ద నుండీ దిగువగేరి వరకు కనకదాస చిత్ర పటాన్ని ట్రాక్టర్లో ఊరేగించారు. కన్యమనులు హారతులు చేత పట్టుకుని ఊరేగింపు ముందు ప్రతేక ఆకర్షణగా నిలిచారు.. ఈ కార్యక్రమంలో కురుబ సంఘము నాయకులు మల్లికార్జున, ఆలూరు చిక్కన్న, తిప్పేస్వామి, ఆదినారాయణ, తిమ్మారాజ్,గోవర్ధన్ చిక్కన్న,నరసింహాలు, ఆంజనేయులు,మంజు,లింగ మూర్తి అఖిల్, నితీష్ మహేష్,ప్రకాష్, నందిష్,తో కురుబ కులస్థులు పాల్గొన్నారు.

# టౌన్ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు కవితా మహమ్మద్ మృతి

## -గుండెపోటుతో సొంత రాష్ట్రం కేరళలో తుదిశ్వాస

**ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త**



కవితా మహమ్మద్ (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కవితా మహమ్మద్ (83) మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన సొంత రాష్ట్రమైన కేరళలోని జిల్లా కేంద్రం కాలికట్‌లోని ఒక హాస్పిటల్‌లో గుండెపోటుతో ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. కవితా మహమ్మద్ ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడిగా, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షుడిగా, డీసీసీ ఉపాధ్యక్షుడిగా సేవలందించారు. కవితా మహమ్మద్ కేరళ రాష్ట్రంలోని కాలికట్ జిల్లా పయోళీకు చెందిన వారుకాగా పదుల సంవత్సరాల క్రితం ఉరవకొండకు వచ్చి ఇక్కడే స్థిరపడి అనేక వ్యాపారాలు నిర్వహించి రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన కేరళ రాష్ట్రానికి వెళ్లిపోయి అక్కడే ఉంటున్నారు. సోమవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది.

# పురంలో...ఏంటి ఈ రాక్షస పాలన నడుస్తోంది

**-వైసిపి నాయకులపై తప్పుడు కేసులు పెట్టడమే కూటమి లక్ష్యం**

**-ప్రజలు గమనిస్తున్నారు...కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు -గిరిజన సీనియర్ వైసిపి నాయకుడు, జెడ్పిటిసి పాలే జయరాంనాయక్ ధ్వజం**

**గోరంట్ల, నవంబర్ 16 ప్రభాతవార్త**



జెడ్పిటిసి పాలె జయరాంనాయక్ (ఫైల్‌ఫోటో)

రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై కూటమి నాయకులు దాడి చేయడం అమానుషమని గిరిజన సీనియర్ వైసిపి నాయకుడు, గోరంట్ల మండల జెడ్పిటిసి పాలే జయరాంనాయక్ ద్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి చేయడం మానేసి అభివృద్ధి చేయడం చేతగాక వాటిని కప్పిపుచ్చుకోవడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద తప్పుడు కేసులు నమోదు చేయడం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను వేధించడం వారి ఆస్తులు ధ్వంసం చేయడం తప్ప కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులకు పాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా ఇలాంటి వాటిని మానుకొని అభివృద్ధి వైపు అడుగులు వేయాలని మీరు చేస్తున్న దౌర్జన్యాలు అరాచకాలు ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా విజయకేతనం ఎగురవేసి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అప్పుడు మీరు చేసిన వాటి అన్నిటికి శిక్ష అనుభవించి తీరాలని, హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలని జెడ్పిటిసి పాలే జయరాంనాయక్ అన్నారు.

# వైసిపి కార్యాలయంపై దాడి అమానుషం

**బొమ్మనహాళ్ నవంబర్ 16 (ప్రభాతవార్త ):**

హిందూపురం వైసిపి కార్యాలయం పై టీడీపీ వారు చేసిన దాడి అత్యంత హేయమైన చర్య అని బొమ్మనహాళ్ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తలు దారుణంగా దాడి చేశారని దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

# గ్రంథాలయ ఉద్యమకారులకు ఘననివాళి

**చిలమత్తూరు, నవంబర్ 16 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

58వ జాతీ య గ్రంథా లయ వారోత్స వాల్లో భాగంగా ఆదివారం చిలమత్తూరు శాఖా గ్రంథా లయం లో గ్రంథాలయ ఉద్యమకారుల కు ఘనంగా నివాళులు అర్పించి స్మరించుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, ప్రభుత్వ కళాశాల లెక్చరర్ హరిబాబు విచ్చేసి గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్.ఆర్.రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులుఅర్పించారు. అనంతరం రిటైర్డ్ టీచర్‌శ్రీరాములు మాట్లాడుతూ గ్రంథాలయఉద్యమంలో ఉద్యమకా రుల పాత్రను, అలాగే భారత స్వాతంత్ర ఉద్యమంలో గ్రంథాలయ ఉద్యమం యొక్క పాత్రను ప్రతి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థిగ్రంథాలయానికి రావడం అలవాటుచేసుకుని గ్రంథాలయం లో ఉన్న చిన్న పిల్లల పుస్తకాలు కథల పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుని జ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చదవడం అలవాటు చేసుకోవడం వలన ఎంతో అభివృద్ధిలోకి రావడం జరుగుతుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆర్.మల్లికార్జు న, సూరి, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో నారాయణ సేవ

**లేపాక్షి, నవంబర్ 16 ప్రభాతవార్త**



సత్యసాయి చిత్రపటానికి పూజలు నిర్వహించిన దృశ్యం

మండల కేంద్రంలోని సాయిసదన్‌లో ఆదివారం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో నారాయణ సేవ కార్యక్రమం జరిగింది. ఉదయం సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజల నిర్వహించారు. అనంతరం సాయి భజనలు నిర్వహించారు. అదేవిధంగా నారాయణసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యసాయిబాబా 100వ శతజయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో లేపాక్షి కెజిబివికి చెందిన గీతాంజలి జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా సత్యసాయి భజన మండలి అధ్యక్షులు రాఘవేంద్రబట్ మాట్లాడుతూ సత్యసాయి స్ఫూర్తితో



నారాయణ సేవ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ సమాజ సేవకు సంసిద్ధం కావాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# గుత్తి డివిజన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

## - ప్రజలు సహకరించాలి - ఈఈ

**గుత్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**



ఈఈ మాట్లాడుతున్న దృశ్యం

ఏపి ట్రాన్స్‌కో గుత్తి డివిజన్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, అయినప్పటికీ ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభపిళ్ళై పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న 220 కెవి పవర్ రిసీవింగ్ స్టేషన్‌లో పాత సర్క్యూట్ బ్రేకర్లు, సివిటిలు, సిటిలు పిటిలు, సిఅండ్‌ఆర్ ప్యానల్‌ను కొత్త వాటితో మార్పు చేస్తున్నామన్నారు. ఈ నెల 17 నుండి 28 వరకు మరమ్మతు పనులు జరుగుతాయన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. అయినప్పటికీ అంతరాయం కలిగితే ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పత్తి చంద్ర ను కలిసిన గోరంట్ల జనసేన నేతలు

**గోరంట్ల నవంబర్ 16 ప్రభాతవార్త**



పత్తి చంద్రతో జనసేన నేతలు.

పుట్టపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ "పత్తి చంద్రశేఖర్ ని కలసిన గోరంట్ల జనసేన నాయకులు మండల అధ్యక్షులు ఎం సంతోష్ కుమార్, జిల్లా సమిత కార్యదర్శి వెంకటేష్ కార్యక్రమాల కమిటీ సభ్యులు పొగతోట వెంకటేష్ సింగల్ విండో డైరెక్టర్ నాగేష్ గొల్ల అనిల్ యాదవ్ గుంటుపల్లి తిరుపాల్ గాజుల రమేష్ చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు రమేష్ యాదవ్ గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# గాడి చర్ల హరి సర్వోత్తమరావు సేవలు మరువలేనివి.

**కొత్తచెరువు నవంబర్ 16 ప్రభావతవార్త.**



ప్రముఖుల జీవిత చరిత్రలను వివరిస్తున్న గ్రంథాలయ అధికారి దృశ్యం

గాడి చర్ల హరి సర్వోత్తమరావు స్వాతంత్ర ఉద్యమంలో కానీ గ్రంథాలయం కు ఆయన అందించిన సేవలు మరువలేను అని గ్రంథాల అధికారి రమేష్ నాయక్ అన్నారు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల జీవిత చరిత్రలు గురించి పాఠకులకు గ్రంథాలయ అధికారి రమేష్ నాయక్ వివరించారు ముఖ్యంగా స్వాతంత్ర ఉద్యమం, గ్రంథాలయం లో ప్రముఖ పాత్ర వహించిన గాడిచర్ల హరి సర్వోత్తమరావు ఎస్సార్ రంగనాథం, పొత్తూరి నాగభూషణం, యన్.జి వెంకటరమణయ్య మొదలైన వారి జీవిత చరిత్ర గురించి ప్రముఖులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులకు పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకున్న కణేకల్ శాఖ గ్రంథాలయం

**కణేకల్, నవంబర్ 16 ప్రభాతవార్త:**



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

58వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాలను పురస్కరించుకొని కణేకల్ శాఖ గ్రంథాలయంలో శనివారం రోజు గ్రంథాలయ ఉద్యమకారుల సేవలను ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యంకి వెంకటరమనయ్య, డా. ఎస్.ఆర్. రంగనాథన్, పాతూరా నాగ భూషణం తదితర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయాధికారి మాట్లాడుతూ గ్రంథాలయాలు స్వతంత్ర ఉద్యమం, విద్యా విస్తరణ మరియు సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాయని తెలిపారు. పుస్తకాల భాండాగారాలైన గ్రంథాలయాలు ప్రజలకు విజ్ఞానం చేరవేసే ప్రధాన వేదికలని, ఈ వారోత్సవాలు గ్రంథాలయ ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకునే ఉత్తమ అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గురుకులంలో బాలల దినోత్సవం రోజున విద్యార్థులచే పనులు !

## - ఆలస్యంగా వెలుగులోకి




విద్యార్థులతో పని చేయిస్తున్న దృశ్యం

**లేపాక్షి, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నాయనపల్లి సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో బాలల దినోత్సవం రోజున ఉపాధ్యాయులు విద్యార్థులచే పలు పనులను చేయించారు. సుదూర ప్రాంతాల నుండి పేద వర్గాల విజ్ఞానవంతులైన పిల్లలు కేవలం చదువుకోవడం కోసమే గురుకులంలో చేరుతున్నారు. అయితే కొందరు పెద్ద పిల్లలతో ఉపాధ్యాయులు పలు రకాల పనులను చేయించడం అందరినీ కలిచి వేస్తోంది. పైగా బాలల దినోత్సవం రోజునే విద్యార్థులతో నిచ్చెన ఎక్కించి బ్యానర్లు కట్టిస్తున్న సమయంలో ఓ వ్యక్తి దానిని వీడియో తీసి వైరల్ చేయడం జరిగింది. సంబంధిత వ్యక్తి మీకు పాఠశాల లేదా, మీతో ఎవరు పనులు చేయిస్తున్నారని అడిగినా విద్యార్థుల నుండి సమాధానం రాలేదు. అక్కడనే ఉన్న ఓ ఉపాధ్యాయుడు ప్రశ్నించిన వ్యక్తిని తాను వీడియో తీస్తూ బెదిరించినట్టు సమాచారం. ఈ విషయంపై వైరల్ అవుతున్న వీడియోను తిలకించి ఉన్నతాధికారులు సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఉరవకొండలో ఒకేసారి విరబూసిన 6 బ్రహ్మ కమలాలు

**ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త**



ఉరవకొండ పట్టణంలోని వార్త విలేఖరి కె.ఆనంద్ రావు, తులసి దంపతుల ఇంట్లో ఆదివారం రాత్రి ఒకేసారి ఆరు బ్రహ్మ కమలాలు విరబూసాయి. దీంతో వారి కుటుంబం బ్రహ్మ కమలాలకు పూజలు నిర్వహించింది. అరుదుగా మాత్రమే ఒక చెట్టుకు ఒకేసారి ఇన్ని బ్రహ్మ కమలాలు పూస్తాయని చెబుతున్నారు. బ్రహ్మ కమలాలు హిమాలయ ప్రాంతంలో కనిపించే ఒక అరుదైన పుష్పం. ఇది సంవత్సరానికి ఒకసారి మాత్రమే రాత్రిపూట వికసిస్తుంది. ఈ పువ్వుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సాంప్రదాయ వైద్యంలో దీనికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నమ్ముతారు.

# ఉద్యమకారుడు అయ్యంకి సేవలు మరువలేనివి

**ధర్మవరంటౌన్, నవంబరు 16 ప్రభాతవార్త**




గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రంథాలయఅధికారి, పాఠకులు

ఉద్యమ కారుడు అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయానికి చేసిన సేవలను మరువలేనివని గ్రంథాలయ అధికారిణి అజంలిసౌబాగ్యవతి పేర్కొన్నారు. 58వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలలో భాగంగా గ్రంథాలయంలో ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, హనుమంతరావు, శ్రీహరిసర్వోత్తమరావు, రంగనాథ్ సేవలను, వారి త్యాగాల గురించి స్మరించుకున్నారు. అనంతరం అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాము, రమణనాయక్, సరస్వతమ్మ, ముకుంద,గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

# మాజీ గ్రంథాలయ చైర్మన్...మహమ్మద్ గౌస్ తో గోరంట మైనార్టీలు.

**గోరంట్ల నవంబర్ 16 ప్రభాత వార్త**

మాజీ గ్రంథాలయ చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ సోమందేపల్లి లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు విచ్చేసిన సందర్భంగా గోరంట్ల మండలంలోని ముస్లిం మైనార్టీ నాయకులు, మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా,అమానుల్లా, ఉస్మాన్ ఖాన్,ఎస్ వినారాయణ కలిశారు.



మాజీ చైర్మన్ ను సన్మానిస్తున్న మైనార్టీలు

# నగరపాలక సంస్థ ముందర భాగంలో సమావేశాలు నిర్వహించడం నిషేధం

**- అనంతపురం డి.ఎస్.పి శ్రీనివాసరావు**

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 16 ప్రభాతవార్త**


డిఎస్పి శ్రీనివాసరావు

నగరపాలక సంస్థ మరియు కె ఎస్ ఆర్ జూనియర్ కళాశాల ముందర రోడ్ పైన సభలు, సమావేశాలు నిర్వహించడం నిషిద్ధం వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు మరియు కుల సంఘాల అందరికి తెలియ చేయడమేనగా సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదేశాలలో నిత్యం వాహనాలు, పాదచారులతో రద్దీ అధికంగా ఉండటం తరుచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తి విద్యార్థులకు మరియు ప్రజలకు అసౌకర్యం కల్గుతోందన్నారు. ప్రజలు మరియు విద్యార్థుల విజ్ఞాపనల మేరకు సదరు ప్రదేశాలలో ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించకుండా నిషేధించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు మరియు కుల సంఘాల వారు పోలీసులతో సహకరించాలన్నారు.

# హక్కుల సాధన సంక్షేమమే మా లక్ష్యం




సభలో మాట్లాడుతున్న బలిజ సంక్షేమ సంఘం నాయకులు

**పామిడి, నవంబర్ 16 ప్రభాతవార్త**

బలిజల హక్కుల సాధన వారి సంక్షేమమే మా లక్ష్యం అని బలిజ సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. పట్టణ సమీప ప్రాంతం కొండూరు రోడ్డులోని అడ్వకేట్ సతీష్ వ్యవసాయ తోటలో ఆదివారం ఉసిరిక వృక్షానికి తులసి మాతకు పురోహితుని ద్వార పూజలు చేపట్టిన బలిజ సంక్షేమ సంఘం వారు బలిజ కులస్థులకు కార్తీక వనబోజనాలను అందించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సభలో బలిజ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ పట్టణంలో శ్రీ కృష్ణ దేవారాయలు విగ్రహాన్ని నెలకొల్పాలని నిర్ణయించటం జరిగిందని త్వరలోనే అందుకనుగుణంగా కార్యాచరణను వెల్లడిస్తామన్నారు. కార్తీకమాసంలో చేసే ఎలాంటి మంత్ర దీక్ష అయినా మంచి ఫలితాన్ని ఇస్తుందని ఇదేక్రమంలో బందువులు స్నేహితులతో కలిసి పచ్చని ప్రకృతిలో విందును ఆరగించటం ద్వార సంతోషాన్ని పంచుకుంటారని ఇది వారి మద్య అనుబంధాన్ని పెంచుతుందని తెలిపారు. బలిజ కులస్థులు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనావుందని తెలియజేస్తూ ప్రభుత్వం బలిజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే వారి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన బలిజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# హంద్రీ-నీవా కాలువలో ప్రభుత్వ డాక్టర్ గల్లంతు

**ఆత్మకూరు నవంబర్ 16 ప్రభాతవార్త**


కార్తీక్ కుమార్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని పంపనూరు గ్రామ సమీపాన గల హంద్రీ-నీవా కాలువలో పడి కార్తీక్‌కుమార్‌రెడ్డి(39) అనే వ్యక్తి గలంతైన సంఘటన జరిగింది.స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఆధివారం బెలుగుబ్బ మండలం దుద్దేకుంట గ్రామానికి చెందిన కార్తీక్ కుమార్‌రెడ్డి బెలుగుబ్బ మండలంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.కార్తీక మాసంలో దైవ దర్శనం కోసం వచ్చారని,హంద్రీనీవా కాలువలో చేతులు,కాళ్లు శుభ్రపరుచుకోవడానికి దిగే సమయంలో కాలుజారి నీటిలో పడి కాలువలో గలంతైనట్లు తెలియజేశారు.మృతునికి భార్య,కూతురు ఉన్నారు.సంఘటన జరిగిన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎస్ఐ లక్ష్మణరావు,సిబ్బంది,స్థానిక ప్రజలతో డాక్టర్ కార్తీక్ కుమార్‌రెడ్డి ఆచూకి కోసం ముమ్మంగా గాలింపు చేపట్టిన ఫలితం ఫలించలేదన్నారు.ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి


కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**శింగనమల, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఆత్మారామ స్వామి దేవాలయంలో ఆదివారం కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538 జయంతి ఉత్సవాన్ని మండల పరిధిలోని కురబలందరూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజే నాగరాజు, కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ ఆవుల కృష్ణయ్య, కురుబ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బ్యాళ్ల నాగేంద్ర, మండల అధ్యక్షులు మంకెన నాగేంద్ర, కురుబ సంఘం నాయకులు బ్యాళ్ల వీర నారాయణ, కోశాధికారి అవినిగొండ చలపతి, చెంద్రాయుడు, బ్యాళ్ల సుదర్శన్, పట్నం నగేష్, బ్యాళ్ల నాగులన్న, బండి పరుశురాముడు, నీళ్లపాల ఎరినాగప్ప, పూలకుంట నారాయణస్వామి, బండి కొండయ్య, చిన్న లింగన్న, ఉద్దాల అనిల్, మిడతల రామకృష్ణ, రాగేసురేష్, కప్పల ఈరన్న, సత్యమూర్తి, అట్టె మల్లికార్జున, ముక్కర ఆది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శింగనమల మండల కేంద్రంలో భక్త కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కురుబలకు టిటిడి పాలక మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలని, స్థానిక సంస్థల్లో కురుబలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

# వైసీపీ నేతల అరెస్టులు దుర్మార్గం

**- వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేరూరు నాగిరెడ్డి**

**అనంతపురం, నవంబర్ 16, (ప్రభాతవార్త బ్యూరో)**


పేరూరు నాగిరెడ్డి

సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో వైసీపీ కార్యాలయం పై టిడిపి గుండాల వాడిలో ధ్వంసమైన వైసీపీ కార్యాలయాన్ని పరిశీలనకు వెళ్లిన వైసీపీ నేతలు అరెస్ట్ చేయడం దుర్మార్గమని వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి న్యాయవాది పేరూరు నాగిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వా మ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో రాజకీయ పార్టీలు మనగడ సాగితేనే రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛకు అర్థం ఉంటుందన్నారు. అలాంటిది రాజకీయ పార్టీలు మనగూడ సాగనివ్వకుండా రాష్ట్రంలో కూటమిపాలన నియంతలా పాలన ను సాగిస్తోందన్నారు. కనీసం రాజకీయ పార్టీ కార్యాలయం కూడా ప్రశాంతంగా ఉండనివ్వకుండా ఏకధాటిగా దాడులు చేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగ పాలనకు తెర లేపుతోందన్నారు. శనివారం హిందూపూర్ పట్టణంలో వైసీపీ కార్యాలయం పై జరిగిన ఘటన కూటమి అరాచకాలకు నిదర్శనమని పేర్కొన్నారు. దాడి ఘటనను పార్టీ కార్యాలయమును పరిశీలనకు వెళ్లిన మా పార్టీ నేతలు జిల్లా పార్టీ అధ్యక్షులను పోలీసులు కట్టడి చేస్తూ ఆపడం, అరెస్టులు చేయడం అక్రమమని, ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు ఎవరికి వారు చేరడం పోటీ చేయడం వంటివి సహజమని అలాంటిది రాష్ట్రంలో వేరొక రాజకీయ పార్టీ మనుగడ సాగనివ్వకుండా ఇలాంటి దాడులు చేస్తూ అప్రజాస్వామిక పాలనకు పాల్పడుతూ భయాందోళన గురి చేయడం ప్రజా ఆగ్రహానికి ఇవి సూచికలన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి విషయ శ్రీ చరణ్, తదితర మాజీ ప్రజాప్రతినిధులను అరెస్టు లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు


ఎక్సైజ్ శాఖ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం వైద్యం నవంబర్ 16 ప్రభాతవార్త**

ప్రొహిబిషన్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ అండ్ కానిస్టేబుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సిబ్బందికి కేసి రామన్న మల్టీస్పెషల్టి హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్. సూపరింటెండెంట్. రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగాలలో ఆరోగ్య సంరక్షణ కీలకమైనదని ప్రతి ఒక్క ఉద్యోగి ఆరోగ్యం విషయంలో కనపరచాలని సూచించారు ఉద్యోగుల కు వైద్య పరీక్షలు విచితంగా నిర్వహించడానికి ముందుకు వచ్చిన కేసీ రామన్న ఆసుపత్రి యాజమాన్యానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జయనాథ రెడ్డి అనంతపురం రామన్న హాస్పిటల్ ఎండి మహేష్ తదితరులుహాజరయ్యారు.

# వైస్సార్సీపీ కార్యాలయంపై దాడిని ఖండించిన వెన్నపూస

**- పరామర్శకి వెళ్తున్న మా పార్టీ నాయకులని ఏ చట్టం మేరకు నిర్బంధించారు..సమాధానం చెప్పండి**

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**


మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

దేవుడి విగ్రహాలని, మా పార్టీకి దేవుడు లాంటి వైఎస్ఆర్ విగ్రహాన్ని పగలకొట్టడానికా.. బాలకృష్ణ మిమల్ని ప్రజలు ఎన్నుకుంది..? అని వైఎస్ ఆర్‌సిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి ప్రశ్నించారు. శనివారం హిందూపురంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపైన ఎమ్మెల్యే బాలకృష్ణ సైకో అనుచరులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడ్ బుక్ రాజ్యాంగం అంటే ఇదేనా.. పార్టీల కార్యాలయాలపై దాడులు, ప్రశ్నించినందుకు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం అని ఆయన ప్రశ్నించారు. కనీసం పరామర్శ కూడా నేరమేనా..? పరామర్శకి వెళ్తున్న వైస్సార్సీపి ముఖ్య నాయకులైన సతీష్ రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఉషశ్రీ చరణ్, పెద్దారెడ్డి, మగ్బుల్, పూల శ్రీనివాస్ రెడ్డి తదితర ముఖ్య నాయకులని పోలీసులు అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నేరుగా పార్టీలపై దాడులు చేస్తున్నా పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రెడ్‌బుక్ రాజ్యాంగం నడిపే ఆలోచనలో కూటమి ప్రభుత్వం నిమగ్నమైందని హత్య రాజకీయాలు, రౌడీల పాలన చేయటం మీద పెట్టిన శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధి మీద పెట్టడం లేదని కూటమి ప్రభుత్వంపైన మండిపడ్డారు.

# సిఐ సతీష్ కుమార్ హత్యని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బాధ్యులు పై కఠిన చర్యలు తీసుకోవాలి**


మాట్లాడుతున్న కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం, కుమ్మర శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త**

గుంతకల్లు పట్టణంలో రైల్వే సిఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న కుమ్మర శాలివాహన సోదరులు సతీష్ కుమార్ హత్యను కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం, కుమ్మర శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె.ఓబుళపతి మాట్లాడుతూ.. సిఐ సతీష్ కుమార్ హత్య చాలా బాధాకరం, అతని హత్య మరణం మా కులానికి వారి కుటుంబానికి తీరనిలోటు అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి, వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొని న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షుడు జె.కె.రామాంజనేయులు మాట్లాడుతూ.. ఈ హత్య కేసులోని ముద్దాయిలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.లక్ష్మన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసులు, నాయకులు నాగేంద్ర, శంకరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సిపి కార్యాలయంపై దాడి దారుణం

**-వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్**


పూల ప్రసాద్

**శింగనమల, నవంబర్ 16 ప్రభాతవార్త**

హిందూపురంలో వైఎస్ఆర్‌సిపి కార్యాలయంపై టిడిపి కార్యకర్తలు దాడి చేయడం దారుణమని ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని, ఇలాంటి హింసాత్మక ఘటనలు సమాజానికి ముప్పు అని వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్ విమర్శించారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దారుణంగా ఉంది అనడానికి ఈ దాడులే నిదర్శనం అన్నారు.

# విద్యుత్ తీగలు తగిలి ఆవు మృతి

**ఆత్మకూరు నవంబర్ 16 ప్రభాతవార్త**


మృతి చెందిన ఆవు

విద్యుత్ తీగలు తగిలి ఆవు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గొరిదిండ్ల గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికుడు ఎర్రిస్వామినాయక్ చెందిన ఆవు పొలాల్లో మేతకు వెళ్లిన సమయంలో విద్యుత్ తీగలు తెగి కిందకు పడడంతో విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి చెందిందని బాధితుడు తెలిపారు.దీంతో సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ఆవు మృతి చెందిందని,జరిగిన సంఘటనపై విద్యుత్ అధికారులకు తెలియపరిచిన వారు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని వాపోయాడు. పాలతో కుటుంబ జీవనం సాగిస్తున్నామని జరిగిన నష్టాన్ని విద్యుత్ అధికారులు బాధ్యత వహించాలని కోరారు.

# సదరం క్యాంపులు రద్దు

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లాలో వికలాంగుల పెన్షనర్ల వెరిఫికేషన్/పునఃపరిశీలన నిమిత్తం వికలాంగుల పెన్షన్‌దారులందరూ జరుగుతున్న సదరం క్యాంపులు, ఈ నెల 23న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తికి వచ్చే వివిపిలకు, భక్తులకు వైద్య సేవలు అందించడానికి మన జిల్లాలో ఉన్న ప్రభుత్వ స్పెషలిస్టు వైద్యులందరూ ఈనెల 19, 20, 21న సదరం క్యాంపులకు హాజరు కాలేరు. తదుపరి నోటీలు జారీ చేసిన విధంగా హాజరు కావాలని తెలిపారు.

# జెవివి అభివృద్ధిలో రోగప్ప పాత్ర కీలకం

**- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్**




మాట్లాడుతున్న జన విజ్ఞాన వేదిక నేతలు

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

మంత్రి రోగప్ప ఉమ్మడి అనంతపురం జిల్లా జన విజ్ఞాన వేదిక అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అలాంటి వ్యక్తి లేకపోవడం సంఘానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంగమేస్‌నగర్‌లోని జెవివి కార్యాలయంలో మంత్రి రోగప్ప సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. అప్పటి రాష్ట్ర ప్రభుత్వము, జన విజ్ఞాన వేదిక కలిసి నిర్వహించిన అక్షరాస్యత కార్యక్రమంలో తను ఎంతో చురుగ్గా పాల్గొనేవారని అన్నారు."పల్లె సుద్దులు" అనే సాంస్కృతిక కార్యక్రమంలో రోగప్ప చాలా కీలకంగా వ్యవహరించే వారని అన్నారు. గత 30 ఏళ్లుగా జన విజ్ఞాన వేదికతో ఆయనకు ఎంతో అనుబంధం ఉందని అలాంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఉద్యోగం, ఉద్యమ సహచరుడు ఈరోజు మన మధ్యన లేకపోవడం చాలా ఆవేదన కలిగించే విషయమని అక్టోబర్ 31న ఆయన మరణించారనే వార్త జీర్ణించుకోలేకపోయానని రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ అన్నారు. అక్షరాస్యత కార్యక్రమం జయప్రదం చేయాలని ఉద్దేశంతో ఆనాడు ఊరూ రా సైకిళ్ల మీద తిరిగేవారమని, వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు అయినప్పటికీ పల్లె భాషలో చాలా సహజంగా మాట్లాడి ఎదుటి వాళ్లను నవ్వించడం ఆయనలో గొప్ప లక్షణమని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు కె.పి.చిత్తప్పఅధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డా.ఆదిశేషు రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, జిల్లా కోశాధికారి మహమ్మద్ జిలాన్, మాజీ జిల్లా అధ్యక్షుడు పి.వెంకటరామిరెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి కెంచా లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు జగదీష్, అర్జున్ నాయక్, ప్రసాద్ రెడ్డి, తిరుపాల్, రామిరెడ్డి, రామకృష్ణ, ప్రసాద్, శాంతరాజు రాఘవేంద్ర, సింహాద్రి సమత నాయకురాలు నాగరత్న, శశికళ, లలిత పాల్గొన్నారు.

# వలి స్వామి భక్తులచే మార్మోగిన సాయి నామ స్మరణ


సాయి నామస్మరణ చేస్తున్న భక్తాదులు

**అనంతపురం కల్చరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**

నగరములోని శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయముశ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఆదివారం సాయి నామస్మరణతో ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి అంటూ భక్తులు 100 భక్తి గీతములు ఆలపించి, అందరిని భక్తిపారవస్తులను చేశారు. ఉదయము 9 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు నిర్విరామంగా సద్గురు వలి స్వామి భక్త నిర్వహించారు. భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా 100 సంవత్సరముల జన్మదిన వేడుకల శుభ సందర్భముగా ఈ కార్యక్రమము నిర్వహించారు. ఓం శ్రీ స్వామి సమర్థ అక్కల్కోట్ మహారాజ్ సేవా సమాజ్ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయ కుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. దేవనూరు సుందరం విజయ్ కుమార్, పుబ్బరాజు విజయ కుమార్, కురుబ చంద్రశేఖర్ బాబు, నాగ ప్రసాద్, రామకృష్ణ, సాయి హర్షిత్, సూర్యనారాయణ రెడ్డి, శశి, చిట్టా శ్రీలత, చిట్టా శ్రీధర్, అనూష, శివమ్మ, రాజేశ్వరి, మాధవి, కుమ్మేత చంద్రశేఖర్ రెడ్డి, కెవిఎస్ చలపతి రెడ్డి తదితరులతో పాటు వివిధ ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, భజన సంఘాల ప్రతినిధులు, దాదాపు 200 మందికే పైగా భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా దేవనూరు సుందరం విజయకుమార్ మాట్లాడుతూ.. భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా 100 సంవత్సరముల జన్మదిన వేడుకల శుభ సందర్భముగా సద్గురు వల్లి స్వామి భక్త మండలి వారిచే 100 భక్తి గీతముల ఆలాపన కార్యక్రమమును నిర్వహించామన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నుండి మినహాయించాలి

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య**




మాట్లాడుతున్న యుటిఎఫ్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త**

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ ఆఫీస్ జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2010కంటే ముందు ఉపాధ్యాయులుగా నియామకం పొందిన వారు తప్పకుండా టెట్ క్వాలిపై కావాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. 2010 కంటే ముందు నియామకం అయిన వారు డిఎస్సి ద్వారా నియామకం చెందారని, ప్రతి సంవత్సరం పాఠశాల విద్యాశాఖ నిర్వహించే శిక్షణా తరగతులకు హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య మాట్లాడుతూ.. మాతృభాషలోనే ప్రాథమిక విద్యను నిర్వహించాలని హైస్కూల్స్‌లో సమాంతర మాధ్యమం ప్రవేశ పెట్టాలని, హైస్కూల్ ప్లస్ పాఠశాలలు బలోపేతం చేయాలని, ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రామప్ప, రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, జిల్లా కార్యదర్శులు సంజీవ్ కుమార్, రాముడు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన ఆలూరు సాంబశివారెడ్డి


నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

**శింగనమల, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని సోదనపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు చౌరెడ్డి కుమార్తె చంద్రిక-అనిల్‌కుమార్‌రెడ్డి వివాహ వేడుకకు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, మాజీ నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులునాయక్, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి బండి లలితా కళ్యాణి, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి, తరిమెల భాస్కర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాచన పల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో

# ఘనంగా 72వ వారోత్సవాలు


రాచనాపల్లి వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**

రాచనాపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘము లిమిటెడ్ లో 72వ అఖిల భారత సహకారవారోత్సవాలు సందర్భంగా మూడవ రోజైన 16న రాచన పల్లి సంఘ భవనము లో ఉదయం 10.00 గంటలకు సంఘ ఛైర్ పర్సన్ కె. రఘు అధ్యక్షత వహించి సహకార పతాకాన్ని ఆవిష్కరించి సహకార గీతాలాపనతో సహకార వారోత్సవాల వేడుకలు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశములో సంఘ డైరెక్టర్స్ యం. శ్రీనివాసులు, బి. నారాయణప్ప హాజరై వారి సందేశాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంఘ మానిటరింగ్ అధికారి యం . నాగమణి సీనియర్ ఇన్స్పెక్టర్ హాజరు కాగ రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం, అనంతపురము నుంచి యం.బి . మురళీ మోహన్, సహకార విద్యాధికారి, అనంతపురము జిల్లా వారు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని సంఘ సి.ఇ.ఓ ఆర్. శ్రీనివాసులు, ఇతర ఉద్యోగులు తగిన సహాయ సహకారము అందించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కె. రఘు మాట్లాడుతూ సంఘ సభ్యులకు అవసరమగు మార్పులను మరియు సంఘ అభివృద్ధికి సభ్యుల అభ్యున్నతికి సాయ శక్తుల కృషి చేస్తానని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొని వారూ సంఘం యొక్క అబివృద్ధికి తగు సూచనల తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్యనారాయణ రెడ్డి, వై.రామకృష్ణారెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీలో ప్రాథమిక పాఠశాలలను నాశనం చేస్తాం, ప్రైవేటు పాఠశాలలను అందలమెక్కిస్తాం

**- కూటమి ప్రభుత్వం, అధికారులు.**

**- రాజ్ కాలనీ పంచాయతీలో పిల్లలకి చదువును దూరం చేయడమే మా లక్ష్యం అంటున్న కూటమి ప్రభుత్వ విధానం.**

**- వాగ్దానాలకే పరిమితమవుతున్న ఎమ్మెల్యే ప్రసంగాలు.**

**అనంతపురం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**


పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం ఉన్న దృశ్యం

అనంత రూరల్ మండలం రాజ్ కాలనీ పంచాయతీలోని ముత్యాలమ్మ కాలనీ ప్రాథమిక పాఠశాలపై అలసత్వం వహిస్తున్న ఏమ్మెల్యే పంచాయతీ సెక్రెటరీ, మరియు,సర్పంచ్, ఎంఈఓ, డీఈవో. రాజీవ్ కాలనీ పంచాయతీలో ముత్యాలమ్మ కాలనీ లో ప్రాథమిక పాఠశాలలో 80 మందికి పైగా విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారని ఈ స్కూలు ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ స్కూల్ లో విపరీతమైన పిచ్చి మొక్కలు మరియు వర్షం నీరు బయటకు పోకుండా అక్కడ నిలబడడం ద్వారా దుర్గంధమైన వాసన వెలబడుతున్నాయి. విపరీతమైన చెత్త కారణంగా దోమలు చెడు పురుగులు ఉండడంవల్ల ముఖ్యంగా విద్యార్థులు చిన్న పిల్లలు కావడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, సరైన త్రాగునీరు, నీటిని సనపరా చేసే ట్యాంకు చీలిపోవడం ద్వారా నీటికి విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఎన్నోసార్లు ముత్యాలమ్మ కాలనీ ప్రజలు ఎంతమంది అధికారులతో చెప్పినా పట్టించుకోకపోవడం వల్ల ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు కూటమి ప్రభుత్వం సంవత్సరం గడిచిపోయిన ఎమ్మెల్యే మాత్రం పంచాయతీకి వచ్చినప్పుడు విద్యార్థులకి ప్రభుత్వ పాఠశాలలకి అన్ని రకాల సదుపాయాలు అందిస్తాం నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పడం జరిగింది కానీ అది ఆచరణలో ఎక్కడ కనిపించడం లేదు రాజు కాలనీ పంచాయతీలో ఐదు గవర్నమెంట్ ప్రాథమిక స్కూల్స్ ఉన్నాయి ఇందులో విద్యార్థులు అంతంత మాత్రమే ఉన్నారు ఈ స్కూల్లో విషయంలో అలసత్వం చూపడం వల్ల విద్యార్థులు ఇందులో చదువుకోకుండా ఇతర స్కూల్ లోకి వెళ్లిపోతున్న పరిస్థితి దీనివల్ల స్కూలు మూతపడేటువంటి ప్రమాదం ఉంది కాబట్టి రాజు కాలనీ పంచాయతీ ప్రాథమిక స్కూల్ లని బాగు పరచుకోవాల్సిన అవసరం అందరికీ ఉంది ఇకనైనా కూటమి ప్రభుత్వ పెద్దలు స్కూల్లో విషయంలో చొరవ తీసుకొని ముత్యాలమ్మ కాలనీ స్కూల్ ని బాగు చేయాలని రాజు కాలనీ మరియు జిల్లా విద్యాశాఖ అధికారులను ఎమ్మెల్యేని డిమాండ్ చేస్తా ఉన్నాం లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ప్రజలను విద్యార్థులను కలుపుకొని నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం.

# రుద్రంపేటలో అనంత వెంకట రామిరెడ్డికి ఘన స్వాగతం పలికిన నాయకులు.

**అనంతపురం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**


అనంత వెంకటరామి రెడ్డి కి స్వాగతం పలుకుతున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ లో వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి కి మరకత లింగ శివపార్వతి సమేత విగ్రహ ప్రతిష్ట బొడ్రాయి ప్రతిష్టలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనంత అర్బన్ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, ఘన స్వాగతం పలికి సన్మానము చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రుద్రంపేట ఎంపిటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి, రుద్రంపేట నాయకులు సుధీర్ రెడ్డి, వెంకట్రాముడు, అక్కమ్మ, ఆరిఫా, సిమ్మి, గ్రామ ప్రజలు, వేల సంఖ్యలో పాల్గొన్నారు మరియు ఆలయ కమిటీ వారు ప్రజల అందరికీ దాదాపు 2000 మందికి అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.

# టిడిపి నాయకుడు రామసుబ్బారెడ్డిని పరామర్శించిన టిడిపి నేతలు

**శింగనమల, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెద్ద జలాలపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సుబ్బారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆదివారం ఆ గ్రామానికి వెళ్లి టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, చిదానందనాయుడు, డీలర్ చెన్నయ్య, ప్రసాద్‌రెడ్డి, సుధీర్‌నాయుడు, గొల్లగంగన్న, తలారి శ్రీరాములు తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో చికిత్స వివరాలను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.


రామసుబ్బారెడ్డిని పరామర్శిస్తున్న టిడిపి నేతలు

04ATP13_04ATP13.qxd 16-11-2025 PM 10:32 Page 1



# శ్రీ కృష్ణదేవరాయల అడుగుజాడల్లో నడుద్దాం,

## విగ్రహ ఆవిష్కరణలో వక్తులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పార్థసారథి

**సోమందేపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బలిజ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ అంగరంగ వైభవంగా స్థానిక బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ బి.కె పార్థసారథి, అహుడా చైర్మన్ టిసి వరుణ్, రాష్ట్ర బలిజ సంఘం అధ్యక్షులు నరసింహులు, విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బలిజ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెనుకొండను రెండవ రాజధానిగా ఎంచుకొని రాజ్యాన్ని పరిపాలించి నటువంటి శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ చేయడం మాకు పూర్వజన్మ అదృష్టమని నాయకులు తెలిపారు. గతంలో బలిజ కులస్తులకు కమిటీ హాల్ నిర్మాణం కొరకు టిడిపి ప్రభుత్వం స్థలం కేటాయిస్తే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు పన్నాగాలు పందిందన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 50 సెంట్లు స్థలాన్ని బలిజ కులస్తులకు చట్టబద్ధంగా చేసి ఇవ్వడం జరిగిందని ఎంపీ పార్థసారథి అన్నారు. ఎంపీ నిధుల కింద 50 లక్షలు రూపాయలు భవన నిర్మాణానికి తోడ్పాటు అందిస్తామన్నారు మంత్రి సవిత మాట్లాడుతూ తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేశారు బలిజలంతా టిడిపి వైపే ఉన్నారని తెలియజేశారు.

నల్లగొండ రాణి పల్లి సమీపంలో తమకు కేటాయించిన 50 సెంట్లు స్థలంలో కార్తీక మాసం వనభోజన కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కొందరిని అలరింపజేశాయి కొంతమంది వ్యక్తులు మాట్లాడుతూ బలిజ కమ్యూనిటీ భవనం కోసం వ్యక్తిగతంగా తమ వంతు సహాయంగా పలువురు కొంత మొత్తాన్ని అందజేయడం కొంతమంది సాయంగా అందజేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమాలకు పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బలిజ సంఘం కమిటీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు కార్యక్రమంలో మాజీ అహుడ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్. మురళి రాయల్. పొగాకు సోమశేఖర్. భవాని రవికుమార్ రాయల్. ఉమేష్ రాయల్. రెడ్డి శేఖర్ రాయల్. బలిజ సంఘం మండల అధ్యక్షుడు. అశ్వర్థ. మణి పులివెందుల నారాయణస్వామి. గార్మెంట్స్ మణి, కిరణ్ టైలర్. జవాజి రమేష్. నవీన్. గుడిపల్లి రంగప్ప. డాక్టర్ సూర్యనారాయణ,తిప్పన్నా.. కావేటి వెంకటేశు. మనం రిపోర్టర్ ఆదినారాయణ. చరణ్ సాయి, శ్రీనివాసులు,కొత్తపల్లి వాటర్ ప్లాంట్ కుమార్.గంగాధర రాయల్ సుమిత్ర రాయల్. ఆర్మీరాజు, జెసిబి రంగనాథ్, ఎల్ఐసి రంగనాథ్,తదితర కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భవన నిర్మాణాల కోసం ఆన్లైన్ అనుమతులు ఇవ్వాలి...

- గ్రామాలలోని ప్రజలు.మూడు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలకు స్టాంప్ డ్యూటీ చెల్లించని రాష్ట్ర ప్రభుత్వం.. గ్రామ సర్పంచులు.
- బిల్డింగ్ పర్మిషన్ల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు.
- పంచాయతీలాకు ఆదాయం సమకూర్చడానికి ఇబ్బందులు పడుతున్నాం... పంచాయతీ కార్యదర్శులు..
- భవన నిర్మాణాల కోసం ఇచ్చే ఆన్లైన్ అనుమతులుఇవ్వాలి..
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి ప్రజలు

**అనంతపురంరూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త :**

అనంతజిల్లాలో భవన నిర్మాణాల కోసం ఇచ్చే ఆన్లైన్ పర్మిషన్ల అనుమతులను గతఎనిమిదినెలలుగా జాయింట్ కలెక్టర్ నిలిపివేయడంతో గ్రామ పంచాయతీలలో నూతనంగా భవన నిర్మాణాలు చేసుకోవాలనుకుంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని గ్రామాలలోని ప్రజలు తెలియజేశారు. భవన నిర్మాణాల అనుమతి కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శుల వద్దకు పోతే గత మూడు నెలలుగా భవన నిర్మాణాల కోసం ఇచ్చే ఆన్లైన్అనుమతులు జాయింట్కలెక్టర్ నిలిపివేయడం జరిగిందని కావున మేము భవన నిర్మాణాల కోసం ఆన్లైన్ అనుమతులు ఇవ్వలేమని పంచాయతీ కార్యదర్శులు తెలపడం జరుగుతుందని రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని నిబంధనలు కేవలం అనంత జిల్లాలో మాత్రమే అమలుచేస్తూ భవననిర్మాణాలకోసంఇచ్చే ఆన్లైన్ అనుమతులు ఎందుకు నిలిపివేయడం జరిగిందో తెలియడం లేదని కావున ఇప్పటికైనా జాయింట్ కలెక్టర్ భవన నిర్మాణాల కోసం ఇచ్చే ఆన్లైన్లోపై దృష్టిసారించి మేము ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొనిగ్రామ పంచాయతీలలో భవన నిర్మాణాల కోసం ఇచ్చే ఆన్లైన్ పర్మిషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామాలలోని ప్రజలు జాయింట్కలెక్టర్కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994లో గ్రామ పంచాయితీల్లో ఆస్తి బదిలీ భూ రిజిస్ట్రేషన్ ఇతర లావాదేవీల పై రాష్ట్ర ప్రభుత్వం విధించిన సుంకల్లో గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరు లాంటి స్టాంప్ డ్యూటీ అమలు చేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల నుంచి గ్రామపంచాయతీలకు రావాల్సిన వాటా నగదు విడుదలచేస్తేనే గ్రామ పంచాయతీలా అభివృద్ధి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సాధ్యమవుతుంది. గత వైసిపి ప్రభు త్వంలో మూడు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ సర్పంచులు స్టాంప్ డ్యూటీ నిలిపివే యడంతో గ్రామపంచాయతీ లో ప్రజలకు మౌలిక సదుపాయాల అభివృద్ధికోసం గ్రామ సర్పంచులు డబ్బు ఖర్చుపెట్టి పనులు చేయడం జరిగిందని, చేసిన పనులకు బిల్లులు కాక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా జాయింట్ కలెక్టర్ భవన నిర్మాణాలకు ఆన్లైన్ అనుమతులు కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ..గత ఎనిమిది నెలలుగా భవన నిర్మాణ ఆన్లైన్ అనుమతులను నిలిపివేసిన జేసి... గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సొంత భవనాలను నిర్మించుకోవడానికి భవన నిర్మాణల అనుమతుల కోసం ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి అనుమతులు తీసుకొని భవన నిర్మాణాలు చేపట్టే వారని, కానీ గత ఎనిమిది నెలలుగా భవన నిర్మాణాలకు ఇచ్చే ఆన్లైన్ పర్మిషన్లను జాయింట్ కలెక్టర్ నిలిపివేయడంతో భవన నిర్మాణాల అనుమతి కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ భవన నిర్మాణాల అనుమతులు ఆన్లైన్లో పన్ను చెల్లింపు సౌకర్యం కల్పించకపోవడంతో గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయానికి గండి పడుతుండడంతో గ్రామాల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ఇప్పటికైనా జాయింట్ కలెక్టర్ భవన నిర్మాణాల కోసం ఇచ్చే అనుమతులు పై దృష్టి పెట్టి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని ఆన్లైన్ అనుమతులు ఇవ్వాలని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలభివృద్ధితో పాటు సిబ్బంది జీతాల చెల్లించలేక ఇబ్బంది పడుతున్నాము : పంచాయితీ కార్యదర్శులు. గ్రామపంచాయతీల్లో మౌలిక సదుపాయాలు, అదేవిదంగా ప్రజలకుకావలసిన మౌలికమైన పనులు అభివృద్ధి చేయాలంటే భవన నిర్మాణ అనుమతులు,పన్నులు ద్వారా వచ్చే ఆదాయంతోనే గ్రామాల అభివృద్ధి చేయడానికి వీలుంటుందని కానీ గత మూడు నెలలుగా జిల్లాలో బిల్డింగ్ అప్రూవల్ ఆన్లైన్ చేయడానికి జాయింట్ కలెక్టర్ నిలిపివేయడంతో గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు, గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అదేవిదంగా సిబ్బందికి నెలనెలా జీతాల చెల్లించడానికి అదే విదంగా పంచాయతీరాజ్ శాఖకు ఆదాయాన్ని సమకూర్చలేక పోతున్నామని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సర్పంచులకు స్టాంప్ డ్యూటీ జమ చేయాలని ప్రభుత్వంను గ్రామాల సర్పంచులు కోరారు. హోవాడా బిల్డింగ్ పర్మిషన్ల నిధులుఎక్కడికి వెళుతున్నాయి... పంచాయతీలనుంచి వెళుతున్న నిధులు, పంచాయతీల అభివృద్ధికి కేటాయించరా? అనంత జిల్లాలోని గ్రామపంచాయతీలో బిల్డింగ్లో నిర్మించుకోవాలన్నా, అదేవిధంగా లేఅవుట్ చేయాలన్నా ముందుగా హోవుడాకు దరఖాస్తు చేసుకొని వాటికి చెల్లించాల్సిన అమోంట్ చెల్లించిన తర్వాతే బిల్డింగ్ నిర్మాణాలు కానీ, లేఅవుట్లలో క్రయ విక్రయాలు కానీ నిర్వచించుకోవాలి, అయితే గ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయం మొత్తం అహుడాకు వెళుతుండంతో గ్రామపంచాయతీలకు ఆదాయం లేక పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడానికి కానీ, పంచాయతీలో అభివృద్ధి పనులు చేయడానికి కానీ నిధుల లేక గ్రామ పంచాయతీలోని సర్పంచులు, అధికారులు తీయరా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, గ్రామ పంచాయతీల నుంచి గ్రామ పంచాయతీల నుంచి అహుడా కు వెళ్లే నిధులు ఎక్కడికి వెళుతున్నాయని, ఆ నిధులు గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేటాయించరని హోవుడా అమోంట్ చెల్లిస్తున్న ప్రజలు గ్రామ పంచాయతీలకి వెళ్లి నిలదీయడం జరుగుతుంది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీల నుంచి హోవుడా కు వెళుతున్న నిధులను ఏ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నారో గ్రామ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం హోవుడా కు ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. అదేవిదంగా భవన నిర్మాణ పన్నుల చెల్లింపు కోసం ఆన్లైన్ అనుమతుల సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామాల్లోని ప్రజలు జేసీ ని కోరుతున్నారు.

# మరుపురాని నాయకుడు జె.వి.ఎస్

## నివాళి అర్పించిన బాలకృష్ణ



నివాళులర్పిస్తున్న బాలయ్య

**హిందూపురం నవంబర్ 16 ప్రభాతవార్త**

ముక్కుసూటి మనస్తత్వం తో చెప్పాలనుకున్నది నిర్మొహమాటంగా మాట్లాడే నాయకుడు జేఈ వెంకటస్వామి అని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కొనియాడారు. స్థానిక జేవిఎస్ కళ్యాణమండపంలో ఆదివారం మధ్యాహ్నం మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, వేణుగోపాల్ ఆధ్వర్యంలో జె వి ఎస్ ప్రథమ వర్ధంతి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలయ్య హాజరై కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ గా వెంకటస్వామి పనిచేసి ఆసుపత్రి అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని బాలయ్య గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీకి ఆయన లోటు తీర్చలేనిదని ఇలాంటి నాయకుడు మనల్ని వీడి అప్పుడే ఏడాది అవుతోందని ఉద్వేగం గురయ్యారు. ప్రథమ వర్ధంతి వేడుకలకు మున్సిపల్ చైర్మన్ రమేష్ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జేవిఎస్ అభిమానులు ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# శత జయంతి వేడుకలకు రానున్న జాతీయ ప్రముఖులు వీరే

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త:**

సత్య సాయి బాబా శతజయంతి వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండి పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. ఇందులో భాగంగా నవంబర్ 19న దేశ ప్రధాని నరేంద్ర మోడీ , 20న కేంద్ర మంత్రి నితిన్ గట్కరి, 21న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడనవిస్, మరియు ఒడిస్సా గవర్నర్ హరిబాబు కంభంపతి, 22న దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , మరియు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పాల్గొంటున్నారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు, యనమల రేవంత్ రెడ్డి, సిద్ధి రామయ్యలు కూడా హాజరుకానున్నారు. వీరితోపాటు గ్లోబల్ కౌన్సిల్ పరిధిలోని 130 దేశాల నుండి పలువురు విదేశీ ప్రముఖులు రానున్నారు.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు సత్యసాయి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.పుట్టపర్తికి రానున్న ప్రముఖులను దృష్టిలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు చర్యలను చేపట్టారు.ప్రశాంతి నిలయంలో కార్యక్రమాలు ఇలా సత్య సాయి బాబా శతజయంతి వేడుకల ను సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మరియు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 18న సత్యనారాయణ వ్రతం మరియు సత్యసాయి బాబా నూతన వెండి రథోత్సవం నిర్వహించనున్నారు. 19న హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించనున్న మహిళా దినోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని ప్రసంగించనున్నారు. 20 21న సత్యసాయి సేవా సంస్థల జాతీయ సదస్సు నిర్వహించబడుతుంది. 22న శ్రీ సత్యసాయి హయ్యర్ సెకండరీ యూనివర్సిటీ 45వ స్నాతకోత్సవం జరగనుంది. 23న సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో స్వర్ణ రథోత్సవం తో వేడుకలు ప్రారంభించనున్నారు. ప్రశాంతి నిలయంలో జోలోత్సవం నిర్వహిస్తారు. సత్యసాయి జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 18 నుండి 23 వరకు దాదాపు 15 లక్షల మంది సత్యసాయి భక్తులు సత్యసాయిని దర్శించుకొనున్నారు. రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా ప్రభుత్వం మరియు సెంట్రల్ ట్రస్ట్ అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు.

# రిజర్వుడు సిఐ సతీష్‌కుమార్ హత్య కేసులో దర్యాప్తు వేగవంతం



బొమ్మలను తరలిస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 16 ప్రభాతవార్త**

గుంతకల్లు రైల్వే రిజర్వుడు సిఐ సతీష్‌కుమార్ శుక్రవారం తెల్లవారు జామున గుత్తి రైల్వే జిఆర్‌పి పరిధిలోని కోమలి వద్ద అనుమానాస్పద స్థితిలో మరణించిన నేపథ్యంలో పోలీస్‌శాఖ దర్యాప్తు వేగవంతం చేసింది. శనివారం డిఐజి షిమోజి ఆధ్వర్యంలో సంఘటనా స్థలంలో సిఐ మరణానికి సంబంధించి, సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. అయితే ఫలితాలు సంతృప్తికరంగా రాకపోవడంతో మరో దఫా సీన్ రీ కన్‌స్ట్రక్షన్‌కు నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక సిఐ రామారావు ఆధ్వర్యంలో సివిల్ మరియు రైల్వే పోలీసులు సంయుక్తంగా మూడు బొమ్మలను తయారు చేయించారు. కూర్చున్న వ్యక్తి, నిలుచున్న వ్యక్తి, అదేవిధంగా మూడు బొమ్మలను స్థానిక రైల్వే స్టేషన్ నుండి చెన్నై నుండి ఎగ్మోర్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ 22157లో సంఘటన స్థలికి తరలించారు. మరో దఫా ఆయన మృతి పట్ల పోలీస్ శాఖ సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసేందుకు నిర్ణయించారు. ఇదివరకే పోస్టుమార్టం నివేదిక మేరకు ఆయన మరణం సహజం కాదని, తలపై గాయాలు ఉన్నాయని నివేదికలు వచ్చాయి. కాగా ఈ సంఘటన వ్యవహారంపై వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసింది. దర్యాప్తులో వాస్తవాలు వెలుగు చూసే అవకాశం కానవస్తోంది.

# అయ్యప్పస్వామి ఆలయంలో మొదలైన అన్నప్రసాద వితరణ

## -జనవరి 14 వరకు కొనసాగనున్న కార్యక్రమం

**ఉరవకొండ, నవంబర్ 16**

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన మాలదారులకు అన్న ప్రసాద వితరణ (చద్ది) కార్యక్రమం ఆలయ అన్నదాన సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభమైంది. ఉదయం నుండి అయ్యప్పస్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, మధ్యాన్నం పడిపూజ నిర్వహించిన అనంతరం అన్నదాన సేవా కమిటీ బాధ్యులు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. గత 20 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న తరహాలోనే ప్రతిరోజూ మధ్యాన్నం 1 గంటకు ఆలయంలో అన్నప్రసాద వితరణ (చద్ది) జనవరి 14 వరకు కొనసాగుతుందని అయ్యప్ప మాలదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు గురుస్వాములను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ బాధ్యులు పంచాయతీరాజ్ డీఈఈ వెంకటేశులు, గోవర్ధనస్వామి తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం (చద్ది) కార్యక్రమం ప్రారంభమైన దృశ్యం

# సమాజ చైతన్యానికి కృషిచేసిన కనకదాసు

## - జయంతి ఉత్సవాల్లో బాలయ్య - హాజరైన మంత్రి, ఎంపి



ప్రసంగిస్తున్న బాలయ్య

**హిందూపురం టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త**

భక్త కనకదాసు సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. హిందూపురం కురువ సంఘం ఆధ్వర్యంలో కనకదాసు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న భక్త కనకదాసు విగ్రహానికి బాలయ్య తో పాటు బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ పార్థసారథి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజన్నప్ప పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంతకు ముందు జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే పిఏ, కురువ సంఘం నాయకుడు బాలాజీ కీలక పాత్ర పోషించారు. ఈ ర్యాలీ లో టిడిపి సీనియర్ నాయకులు మంగేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాలయ్య మాట్లాడుతూ భక్త కనకదాసు జయంతి వేడుకలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వేడుకల సందర్భంగా పట్టణ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి.



ర్యాలీ లో పాల్గొన్న నాయకులు

# భారీగా మద్దతు ఇచ్చిన శ్రేణులకు థాంక్స్

## వైసిపి ముఖ్య నేత వేణు రెడ్డి

**హిందూపురం నవంబర్ 16 ప్రభాతవార్త**

హిందూపురం వైఎస్ఆర్సిపి కార్యాలయంపై తెలుగుదేశం గుండాలు చేసిన దాడిని ఖండించేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చిన వైసిపి శ్రేణులకు తాను ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నానని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక భర్త ముఖ్య నాయకులు గుడంపల్లి వేణు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వైసిపి ఇన్చార్జిలు, ముఖ్య నేతలు ఈ ఘటనను తీవ్రంగా ఖండించి సంఘీభావం తెలిపారని అన్నారు. వేలాదిగా తరలివచ్చి అండగా నిలిచారని అన్నారు. అధికారం శాశ్వతం కాదని జగన్ 2.0 అధికారంలోకి రాగానే తెలుగు తమ్ముళ్ల ఊహ కూడా అందని పరిస్థితి ఉంటుందని మరోసారి ఆయన వార్నింగ్ ఇచ్చారు.





మాట్లాడుతున్న వైసీపీ నేత వేణు రెడ్డి

దాడుల సంస్కృతిని హిందూపురం ప్రజలు ఆమోదించారని దీనిని గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పుడైనా ఎమ్మెల్యే బాలకృష్ణ కృషి చేయాలని కోరారు. దాడిని ఖండించిన నాయకులు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ రంగయ్య, పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, తదితర నాయకులు ఆదివారం హిందూపురానికి వచ్చారు. వైసీపీ కార్యాలయాన్ని పరిశీలించి దిగ్భ్రాంతి గురయ్యారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. టిడిపి వర్గీయుల విధ్వంసకాండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భక్త కనకదాసు, చిత్రపటాలతో పాటు వైఎస్ఆర్ విగ్రహం పగిలిపోయిన వాటిని పార్టీ ఇన్చార్జి దీపిక చూపించారు. తగిన సమయంలో ప్రజలు గుణపాఠం చెబుతారని టిడిపిని హెచ్చరించారు.

# శ్రవణానందం శ్రీ సత్యసాయి నామం



ఉస్తాద్ అలీ ఖాన్ బృందాన్ని సత్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులు



కచేరి నిర్వహిస్తున్న ఉస్తాద్ అలీ బృందం

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త:**

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సాయి నామంతో ఆలపించిన భక్తి గీతాలు శ్రవణానందంగా ఉన్నాయి. ప్రసిద్ధ వాయిద్య కారులైన ఉస్తాద్ అంజాద్ అలీఖాన్, మరియు ఆర్యన్ అలీ అద్భుతమైన వాయిద్యంతో కూడిన సాయి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. సత్య సాయి ట్రస్ట్ వర్గాలు వారిని బాసరసాయ చిత్రపటంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది సాయి భక్తులతో పాటు విదేశీభక్తులు కూడా పాల్గొన్నారు. ప్రశాంతి నిలయంలో సోమవారం కార్యక్రమాలు సాయంత్రం 4:30 నిమిషాలకు వేదంతో ప్రారంభమవుతాయి. 5 గంటల నుండి ప్రముఖ వీణ వాయిద్య కారులైన పండిత్ విశ్వమోహన్ బట్ బృందం సాంస్కృతిక సంగీత కచేరిని నిర్వహించనున్నారు.

# వాల్మీకి ఆలయంలో బాలయ్య ప్రత్యేక పూజలు

**హిందూపురం టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త**

పట్టణంలోని బెంగళూరు రోడ్లో ఉన్న మహర్షి వాల్మీకి ఆలయంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజుల తన పర్యటనలో భాగంగా రెండవ రోజు ఆదివారం వివిధ కార్యక్రమాల్లో బిజీ బిజీగా గడిపిన బాలకృష్ణ నూతనంగా నిర్మించిన వాల్మీకి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణ, ఆదినారాయణ, వై.ఎల్. శ్రీనివాసులతోపాటు టిడిపి యువ నాయకులు ఎర్రగడ్డ పవన్ కుమార్ భారీ పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. మానవాళికి అపురూపమైన సుందరకావ్యం అందించిన మహానుభావుడు మహర్షి వాల్మీకి అని బాలయ్య కొనియాడారు. వాల్మీకి లు అంటే తెలుగుదేశం పార్టీకి ఎంతో అభిమానం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



బాలయ్యను సత్కరిస్తున్న పవన్

# కన్నుల విందుగా చిత్రావతి నది తీరాన లేజర్ షో

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) నవంబర్ 16 ప్రభాతవార్త:**

శ్రీ సత్య సాయి బాబా శతజయంతోత్సవాల సందర్భంగా చిత్రావతి నది తీరాన ఏర్పాటు చేసిన అద్భుత లేజర్ షో భక్తులను, సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తోంది. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జీవిత చరిత్రను, ఆయన దివ్య సేవా స్ఫూర్తిని, చిత్రావతి నదితో ఉన్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని సరికొత్త విజువల్ ఎఫెక్ట్లతో ప్రజలకు తేటతెల్లం చేసేలా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపకల్పన చేశారు.ప్రతిరోజూ సాయంత్రం 7:30 గంటలకు తెలుగులో, రాత్రి 8:00 గంటలకు ఇంగ్లీషులో, 8:30 గంటలకు హిందీలో ఈ లేజర్ షో ప్రదర్శిస్తున్నారు. రంగుల కాంతులతో, హైటెక్ ప్రొజెక్షన్లతో అలరారే ఈ దృశ్యావిష్కరణను పుట్టపర్తి పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, శతజయంతోత్సవాలకు దేశ విదేశాలనుంచి చేరుకున్న లక్షలాది భక్తులు ఆసక్తిగా వీక్షిస్తున్నారు.చిత్రావతి నది తీరాన గాలి, నీటి మధ్య ప్రతిధ్వనించే లైట్ ఎఫెక్ట్స్, సంగీతం, వివరణ అన్ని కలిసి భక్తులను దైవానుభూతిలో ముంచెత్తుతున్నాయి. శతజయంతోత్సవాల్లో భాగంగా పుట్టపర్తి సందడి మరింతగా పెరిగి, ఈ లేజర్ షో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.



లేజర్ షో లో స్వామివారి ప్రతిబింబ ప్రదర్శన